## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:125 | ఆదివారం ,నవంబర్ 30, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ప్రగల్భాలు పలికి పిల్లల వెనక దాక్కున్నారా?:

### పాక్ నోరు మూయించిన భారత్



పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. అసలేం జరిగిందంటే..
యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్–పాక్ అధికారుల మధ్య చర్చ జరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరపున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణే, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ఫైసల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు.

పేజి 2లో

## శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులు..

### స్పందించిన మంత్రి లోకేశ్



అమరావతి: దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులను స్వదేశానికి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు తీసుకున్నారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందించాలన్నారు.తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ ప్రాంతాలకు చెందిన 25 మంది తెలుగు పర్యాటకులు ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంకకు వెళ్లారు. తుపాను కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. తమను భారత్‌కు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. విమానాలూ రద్దయ్యాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు ప్రజల విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ స్పందించారు. త్వరితగతిన భారత్‌కు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈమేరకు తన కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు.

పేజి 2లో

## రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్ల ఏర్పాటు

### రాజధాని అభివృద్ధి ఇక 'అన్‌స్టాపబుల్' అని ప్రకటించారు.




- అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు, మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు.
- రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను రైతులకు వివరించా.
- త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది.
- గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం.
- రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాంబీ త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం.

అమరావతి: రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

పేజి 2లో

## శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

- వరదలకు ఇప్పటికే 123మంది మృతి
- మరికొందరి ఆచూకీ గల్లంతు
- దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన



దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా.. అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని

పేజి 2లో

## 'దిత్వా' తుపానుపై హోం మంత్రి అనిత సమీక్ష

- హోం మంత్రి అనిత విపత్తుల ప్రతిస్పందన సంస్థ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.
- తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలెర్ట్ చేయాలని ఆదేశించారు.
- ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలన్నారు.
- ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సహాయక చర్యల కోసం పంపించాలని ఆదేశించారు.



## కె.శ్రీనివాస్.. కోరుకొండ నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి!



2లో

## తిరుమల కల్తీనెయ్యి కేసు

మరో 11మందిని నిందతులుగా చేర్చిన అధికారులు



2లో

## వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు:

### కేంద్ర మంత్రి పెమ్మసాని



- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది.
- మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ హాజరయ్యారు.
- 400 కేవీ విద్యుత్ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయని కేంద్ర మంత్రి తెలిపారు.
- 38 వేల మందికి హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని

పేజి 2లో

తుళ్లూరు: రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. అమరావతి సీఆర్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, సీఆర్‌డీఏ అధికారులు హాజరయ్యారు.

## 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

### ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్



దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

పేజి 2లో



## సి ఐ కొండారెడ్డి,యస్ ఐ రవీంద్ర బాబు ని మర్యాద పూర్వకంగా కలసిన యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలి రెడ్డి సుబ్బారెడ్డి, ఉమాపతి రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 29**

లక్కిరెడ్డి పల్లె మండల పోలిస్టేషన్ నందు సీఐ కొండారెడ్డి,యస్ ఐ రవీంద్ర బాబు గని కలసి దుశ్శాలువాతో సన్మానించి పూలబుకె అందచేసిన పలు విషయాల పై చర్చించిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, మార్ల మోహన్ రెడ్డి, ముక్తార్ అహ్మద్,దండే శ్రీనివాసులు, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,జె కె టైలర్, చీర్ల సుధాకర్ యాదవ్, ధర్మా రెడ్డి,మాజీ డీలర్ రామయ్య,రామకృష్ణ , గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంపేట అంటే చిన్న చూపు



**జన సముద్రం న్యూస్ చింతలపూడి నవంబర్ 29**

చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని సుప్రీం పేట పై వివక్ష చూపుతున్న మున్సిపల్ కమీషనర్.

సుప్రీం పేటలో ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు పెరిగిపోయి కనీసం కాలనీలో నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉంది.. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎప్పటి వరకు జెసిబిని పంపించడం లేదు. డ్రైనేజీల సైతం అస్తవ్యస్తంగా ఉన్న ఒక్క పని కూడా జే సి బీ తో చేపట్టడం లేదు.

నగర పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి, నాగిరెడ్డి గూడెం,మారుతి నగర్, ఎన్టీఆర్ కాలనీ, పాత చింతలపూడి ఇతర ప్రాంతాల్లో రోజుకి 5వేలు ఖర్చుపెట్టి మరి జెసిబి తో పనులు చేపిస్తున్న వైనం.

కానీ సుప్రీం పేటలో మాత్రం ఒక్కరోజైనా జెసిబి తో పని చేయించిన పాపాన పోలేదు. రేపు మాపు అంటూ కాలం గడుపుతున్నారు కానీ సుప్రీం పేటను పూర్తిగా వదిలేసిన మున్సిపాలిటీ సిబ్బంది..

ఎక్కడ చూసినా దోమలతో పేట ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు...

## ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్

### మండల బిజెపి మాజీ అధ్యక్షులు.

### రొడ్డ వెంకట్రావు.

**దొనకొండ నవంబర్ 29 జనసముద్రం : మండలంలో**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం ముఖ్యంగా పేద ప్రజల కోసం ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహించారు, అందులో భాగంగా పేద ప్రజలకు ఉచితంగా ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేయడం జరిగింది. త్వరలో మళ్లీ ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్లు రాబోతున్నాయి, ఈ అవకాశాన్ని దొనకొండ మండలంలోని గ్యాస్ కనెక్షన్ లేని ప్రతి ఒక్క పేద కుటుంబ సభ్యుడు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి రెగ్యులేటర్ గ్యాస్ స్టవ్ ట్యూబ్ గ్యాస్ తో కూడిన సిలిండర్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రోడ్డ వెంకట్రావు తెలియజేశారు.

# శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

మొదటి పేజీ తరువాయి

శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ

శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

## ప్రగల్భాలు పలికి పిల్లల వెనక దాక్కున్నారా?:

మొదటి పేజీ తరువాయి

అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదు' అని ఎక్స్‌లో రాసుకొచ్చింది.

**దేశ ప్రగతికి గీతాసారం మూలం**

పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ (%ఖుఅ ణవవజుఖుని%) తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణే కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నాయాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందాన్ని ఏర్పాటుచేసుకొని చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది.

## కె.శ్రీనివాస్.. కోరుకొండ నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి!

మొదటి పేజీ తరువాయి

వైస్ అడ్మిరల్ కుదరవల్లి శ్రీనివాస్ ఇటీవలే విశాఖపట్నం నేవల్ ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. నౌకాదళంలో అత్యంత కీలక స్థానంలో ఉన్న ఆయన కోరుకొండ సైనిక్ స్కూల్ పూర్వ విద్యార్థి. సాంకేతిక నైపుణ్యాలతోపాటు అంకితభావం, నాయకత్వ లక్షణాలు ఆయన్ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. నౌకాదళంలో అనేక కీలక హోదాల్లో సేవలందిస్తోన్న ఆయన తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్నారు.

**సైనిక్ స్కూల్‌లో మొదలై..**

కృష్ణా జిల్లాలోని నిమ్మకూరులో 1968లో శ్రీనివాస్ జన్మించారు. చిన్నతనంలో అతడి ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు పూర్ణానంద దాస్, తల్లి రత్నకుమారి.. 1979లో కోరుకొండ సైనిక్ పాఠశాలలో ఆరో తరగతిలో చేర్పించారు. ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడే ఉత్తరకాశీలోని నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ (%చీ×వీ%)లో బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తిచేశారు. 1985లో స్కూల్ కెప్టెన్ అయిన శ్రీనివాస్.. ఆ మరుసటి ఏడాది ప్రతిష్ఠాత్మక నేషనల్ డిఫెన్స్ అకాడెమీ ఖడ్క్వాస్లాలో క్యాడెట్‌గా చేరారు. లోనావాలాలోని ఐఎన్ఎస్ శివాజీలో ఉన్న నౌకాదళ కాలేజీ నుంచి మెరైన్ ఇంజినీరింగ్‌లో బీ.టెక్ పూర్తిచేశారు.

**సుదీర్ఘ అనుభవం..**

ఐఎన్ఎస్ విరాట్‌తోపాటు ఆఫ్‌షోర్‌లో అనేక సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో శ్రీనివాస్ సేవలందించారు. వైమానిక వాహక నౌక, ప్రొపల్షన్ సిస్టమ్‌లలో ఆయనకు విశేష అనుభవం ఉంది. ఈ క్రమంలోనే ప్రతిష్ఠాత్మక విక్రమాదిత్య ప్రాజెక్టు కోసం ఆయన్ను రష్యాకు పంపించారు. అంతేకాదు తాను ఇంజినీరింగ్ చదివిన ఏఎన్ఎస్ శివాజీ కమాండ్ బాధ్యతలు స్వీకరించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యుత్తమ పనితీరు, నౌకాదళంలో ఆయన సేవలకు గుర్తింపుగా 2022లో రియర్ అడ్మిరల్ ర్యాంక్ పొందారు.

**రెండో వ్యక్తిగా..**

విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటెండెంట్‌గా 2024లో బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్.. ఇటీవలే వైస్ అడ్మిరల్‌గా పదోన్నతి పొందారు. 63 ఏళ్ల కోరుకొండ సైనిక్ స్కూల్ చరిత్రలో ఈ పాఠశాల నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి చేరుకున్న మొదటి వ్యక్తి ఎంఎస్ పవార్ కాగా.. రెండో వ్యక్తిగా కె. శ్రీనివాస్ నిలిచారు. ఈ పాఠశాల నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది త్రివిధ దళాల్లో కీలక హోదాలకు చేరుకున్నారు.

# రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్ల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

"క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయి. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించా.

అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

మొదటి పేజీ తరువాయి

అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు.దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదీస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.

## తిరుమల కల్తీనెయ్యి కేసు

### మరో 11మందిని నిందతులుగా చేర్చిన అధికారులు

మొదటి పేజీ తరువాయి

తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

## 'దిత్వా' తుపానుపై హోం మంత్రి అనిత సమీక్ష

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ' దిత్వా' తుపాను హెచ్చరికల నేపథ్యంలో విపత్తుల ప్రతిస్పందన సంస్థ కార్యాలయంలో హోం మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలెర్ట్ చేయాలన్నారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి.. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. సహాయక చర్యల కోసం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలని ఆదేశించారు. రేపు, ఎల్లుండి దక్షిణ కోస్తా జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్ష సూచన ఉందని అధికారులు వివరించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అలర్ట్‌గా ఉండాలని సూచించారు.

## వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు:

మొదటి పేజీ తరువాయి

జరీబు-మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్ లంక భూముల అంశంపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 38 వేల మందికి ఇంతకుముందు హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని మంత్రి పెమ్మసాని తెలిపారు. గ్రామాల్లో తిరిగి ఒక నెలలోగా పింఛన్లు, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 400 కేవీ, 200 కేవీ లైన్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. 400 కేవీ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయన్నారు. " ప్లాట్లకు సంబంధించి వీధి పోటు సమస్యపై రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలా లేకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించాం. భూ సమీకరణకు రాని గ్రామాల్లో సేకరణ దిశగా ముందుకెళ్తున్నాం. కోర్టులో కేసులు వేసిన వారితో మంత్రి నారాయణ మాట్లాడారు. కొందరు రైతులు కేసులు వెనక్కి తీసుకున్నారు.

ప్లాట్ల కేటాయింపు విషయంలో కొందరికి సమస్యలు వచ్చాయి. కేసులు పరిష్కారమయ్యే వరకు రైతులు ఓపిక పట్టాలి. రైతుల హెల్త్ కార్డుల్లో మార్పులు, చేర్పులు అవకాశం కల్పిస్తాం. నెల రోజుల్లో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించాం. వెంకటపాలెంలో హైటెన్షన్ లైన్ల భూ సేకరణ సమస్య ఉంది. పూలింగ్ కంటే ముందే తీసుకున్న భూమిని ఇప్పుడు పూలింగ్‌లో కలపాలని రైతులు కోరుతున్నారు. దీనిపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నాం. గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తాం. నిబంధనలు ఉల్లంఘించి గ్రామకంఠాలు పొందిన వారి నుంచి భూములు వెనక్కి తీసుకుంటాం. కలెక్టర్, ఉన్నతాధికారులు దీనిపై కార్యాచరణ రూపొందించారు. లంక భూములు, అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాంశ" అని పెమ్మసాని తెలిపారు.

రాజధానిలో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. సమస్యలు తమ దృష్టికి రాగానే అధికారులకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. గ్రామకంఠాల్లో అన్యాయం జరిగినట్లు కొందరు చెబుతున్నారని.. ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ భూములపై అధ్యయనానికి రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసినట్లు చెప్పిన ఆయన.. తాను కూడా అందులో సభ్యుడిగా ఉన్నట్లు తెలిపారు. రాజధాని గ్రామాల్లో రోడ్ల కోసం ఇళ్లు, స్థలాలు తొలగిస్తే యజమానులకు సీఆర్‌డీఏ తరఫున టీడీఆర్ బాండ్లు జారీ చేస్తామన్నారు.

## కంటైనర్‌లో మంటలు.. ప్రాణాలతో బయట పడిన డ్రైవర్, క్లీనర్

ఇచ్ఛాపురం గ్రామీణం: కొనిసి జాతీయ రహదారి-16పై ఆంధ్రా నుంచి ఒడిశావైపు వెళ్తున్న కంటైనర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో వాహనం పూర్తిగా దగ్ధమైంది. అప్రమత్తమైన డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గమనించిన స్థానికులు.. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బ్రహ్మపుర ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# అంకుషాపూర్ లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

- ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం మీ హక్కు
- విజిలెన్స్ కమిటీ మెంబర్స్ తాల్క రాములు




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.29)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ అంకుషాపూర్ లో మున్సిపల్ వార్డ్ ఆఫీస్ పరిధిలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ ఐ కావ్య రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ చదువు లేక ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక ఎన్నో ప్రభుత్వ పథకాలకు ఎస్సీ,ఎస్టీ ప్రజలు దూరమవుతున్నారని,భారత రాజ్యాంగం నందు పొందుపరచిన రిజర్వేషన్లు,ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు.ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మరియు ఇళ్ల పట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు.మీ అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వచ్చిన ఎడల చట్టపరిధిలో మీకు న్యాయం చేయగలనని చెప్పారు.ఈ సందర్భంగా విజిలెన్స్ కమిటీ మెంబర్ తాల్క రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం నందు పొందుపరిచిన ఫలాలను ఉపయోగించుకొని ప్రతి ఒక్క పేద విద్యార్థి అభివృద్ధి చెందాలని సూచించారు.పిల్లలు తన తల్లి దగ్గర ఎలాగైతే మారాం చేసి తన కోర్కెలను తీర్చుకుంటారో అదే విధంగా పేద ప్రజలు ప్రభుత్వం దగ్గర తమకు వచ్చిన పథకాలను అడిగి తీసుకునే హక్కు ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ధన్య నాయక్,జీ పీ వో శ్రావణ్,వి ఆర్ ఏ మేడబోయిన బాలరాజు,జహీరుద్దీన్,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ తోనే చరిత్ర మలుపు తిప్పిన రోజు

- ఒక బక్కపలుచని వాడి దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసింది







**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.29)**
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ దీక్ష దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దీక్ష దివస్ అంటేనే చరిత్ర 29 నవంబర్ 2009 మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్ తోనే చరిత్ర మలుపు తిప్పిన రోజు తెలంగాణ రాష్ట్రం కోసం మన ఉద్యమ నేత చావో రేవో అంటూ సమర శంకరం పూరించిన రోజు ఈరోజు ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.29 నవంబర్ 2009 తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య బీజం పడిన రోజు.ఒక్క బక్కపలుచనివాడి దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసింది.ఢిల్లీ కోటలను బద్దలు కొట్టింది.ఆంధ్రా నాయకుల కుట్రలను కుదిపేసింది.దేశమే తెలంగాణ దిక్కు చూసేలా చేసిందని,చివరికి తెలంగాణను తెచ్చిపెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గాదారి కిషోర్,బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు మాజీ మున్సిపల్ ఛైర్మన్లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్,గ్రామ శాఖ అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్ లు,పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ ,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 29:**
కేంద్ర ప్రభుత్వం పాత విత్తన చట్టం - 1966 ను మార్చి నూతన విత్తన చట్టం - 2025 తీసుకురావాలనే ఆలోచనతో ప్రతిపాదించిన ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో నిర్వహించిన ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్ పి. చంద్రయ్య, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆదర్శ రైతులు, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు, విత్తన డీలర్లు, ఎఫ్.పి.ఓ. సభ్యులకు అవగాహన కల్పించి, అభిప్రాయ సేకరణ వివరాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపేట చెకపోస్ట్ ను సందర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్...



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 29**
మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగేందుకు జిల్లా పోలీసులు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా ఎస్పీ డా. శబరీష్ అన్నారు.
ఎన్నికల సమయంలో జరిగే అక్రమ రవాణా నగదు పంపిణీ మద్యం సరఫరా వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు పోలీస్ సిబ్బంది డ్యూటీలో ఉంటూ, వాహనాలు %-% వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నాలను ముందుగానే నిరోధించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి గస్తీలు, సర్ప్రైజ్ చెకింగ్ మరియు నిరంతర పర్యవేక్షణ ను మరింత బలపరిచినట్టు ఎస్పీ పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై తక్షణ చర్యలకు వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే 100కు కానీ సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్చవాలు



**జగిత్యాల నవంబర్ 29 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.శనివారం వారోత్చవాల్లో భాగంగా వివిధ సంఘాలకు జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య ము వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు. కుటుంబంను యూనిట్ గా తీసుకొని తల్లిదండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్య ము కలిగించాలన్నారు.ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యంశముగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, మైనారిటీ నేతలు ఎం.డి. యాకూబ్,పుత్రయ్య,మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగ%శీ% జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా మెంబర్ పబ్బా శివానందం,విద్యార్థి జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి,యువజన జేఏ సీ జిల్లా నేతలు కూసరి అనిల్ కుమార్,పంబాల రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఎస్సీ కాలనీ సంబంధించిన, అంబరు పేట వెళ్లే దారిలో,, ట్యాంక్బండ్ కి పక్కన ఉన్నటువంటి స్మశాన వాటికను శుభ్రం చేయాలి..



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**
మేకల రాజా ఎంఆర్పిఎస్ మధిరలిమండల ప్రెసిడెంట్
మధిర ఎస్సీ కాలనీ సంబంధించినటువంటి స్మశాన వాటిక దట్టమైన చెట్లతో నిండి ఉన్నది. కనీసం పోవడానికి కూడా దారి లేకుండా పిచ్చి చెట్లతో నిండి ఉన్నది. కొన్ని రోజుల క్రింద కూడా మున్సిపల్ కమిషనర్ గారితో తెలియజేయడం జరిగింది,, దీనికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు. కావున, ఇప్పటికైనా చొరవ తీసుకొని మున్సిపల్ కమిషనర్ గారు మా ఎస్సీ కాలనీ సంబంధించిన స్మశాన వాటిక శుభ్రం చేయగలరని కోరుతున్నాము..
మేకల రాజా మాదిగ,ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు.
ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు
జహంగీర్
రాజారత్నం మాదిగ.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్టియు టిఎస్ సంఘం చేయూత



**జగిత్యాల నవంబర్ 29 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల్ మండల పరిషత్ పాఠశాల కేశాపూర్ లో పనిచేయుచున్న ఆవుల రవి సెకండరీ గ్రేడ్ టీచర్ తేది. 12-11-2025 రోజున దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా,పిఆర్టియు టిఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి,వారి కుటుంబానికి ఈరోజు ఒక లక్ష రూపాయల(1,00,000/-) చెక్కును అందజేసిన పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఆనందరావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు,మండల అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఇల్లూరు గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కోట మరియమ్మ గారు...





**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...**
ఇల్లూరు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు.భట్టి విక్రమార్క గారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోట.అంజయ్య గారి భార్య కోట మరియమ్మ గారు నేడు నామినేషన్ దాఖలు చేశారు.
నామినేషన్ సందర్భంగా పార్టీ నాయకులు, స్థానిక మహిళా సంఘాలు, యువత పెద్ద ఎత్తున హాజరై మద్దతు పలికారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రజలు విశ్వసించి అవకాశం ఇస్తే పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కోట మరియమ్మ గారు తెలిపారు.

# ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి,

**●మంచిర్యాలజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 29:

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టి.జి.ఆర్.ఎ.సి.) సంచాలకులు, అదనపు జనరల్ సంచాలకులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పి. మనోహర్, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు ఈ.రాజేశ్వర్ లతో కలిసి నోడల్ అధికారులు, సహాయ ఖర్చుల పరిశీలకులు, ప్రత్యేక బృందాల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్



కమిటీలను ఏర్పాటు చేసి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభ్యర్థుల ప్రచారంలో వినియోగించే ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం జారీ చేసిన ధరల పట్టికను అనుసరించి లెక్కించాలని తెలిపారు. 5 వేల జనాభా కంటే అధికంగా ఉన్న సర్పంచ్ స్థానానికి 2 లక్షల 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 1 లక్ష 50 వేల రూపాయలను, వార్డు సభ్యుల స్థానానికి 5 వేల జనాభా కంటే ఎక్కువగా ఉంటే 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 30 వేల రూపాయలను ప్రచార వ్యయ పరిమితి విధించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు బ్యాంకు ఖాతా కలిగి ఉన్నట్లయితే సదరు శాఖలో నూతన కరెంట్ ఖాతాను తెరిచి వినియోగించుకోవచ్చుని, ఇతర బ్యాంకు శాఖలలో



అయితే నూతన ఖాతా తెరిచి వినియోగించాలని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నిర్దిష్ట నమూనాలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, సహాయ ఖర్చుల పరిశీలకులు ఖర్చుల వివరాలను పరిశీలించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు అధికారులు, సంఖ్య ఎక్కువగా అవసరం ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికలకు సమానంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసేంత వరకు జిల్లాలోని బెల్ట్ షాపులను మూసి ఉంచాలని, అభ్యర్థుల ప్రచార అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ఖర్చుల పరిశీలకులు, నోడల్ అధికారులు, ప్రత్యేక బృందాల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికే పట్టం కడతామంటున్న ప్రజలు

**●కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం**

**●చొప్పదండి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న అభ్యర్థులు**

**●-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండలం కురిక్యాల గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ కడారి కనకయ్య, సర్పంచ్ అభ్యర్థి కడారి రేణుక ఎమ్మెల్యే సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని, 70నుండి 80శాతం సర్పంచ్, వార్డు స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శనివారం గంగాధర మండలం కురిక్యాల గ్రామ



తాజా మాజీ సర్పంచ్ కడారి కనకయ్య, సర్పంచ్ అభ్యర్థి కడారి రేణుక, 200 మందితో ఎమ్మెల్యే సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, మండలంలోని మధురానగర్ ప్రజా కార్యాలయంలో కండువాళ్ళ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లలో గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం కుంటూ పడిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో సైతం గతంలో జరగని అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్, వార్డు స్థానాల్లో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మేర్గ కొండయ్య, అర్కుటి లింగయ్య, ఒగ్గరి శ్రీనివాస్, జవ్వాజి మహేందర్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తాం

**●బి ఆర్ ఎస్, సిపిఎం, జిడిపి అభ్యర్థులను ఆశీర్వదించండి గెలిపిం చండి**

**●భద్రాచలం ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి మానె. రామకృష్ణ విజ్ఞప్తి**

జనసముద్రం న్యూస్ నవంబర్ 29 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

డిసెంబర్ 11వ తేదీన జరుగుతున్న భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్, సిపిఎం, జిడిపి అభ్యర్థులు శనివారం నామినేషన్లు వేస్తున్న సందర్భంగా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి 3 మూడు పార్టీల ప్రధాన నేతల ఆధ్వర్యంలో అమరవీరులకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ కుంజ. బొజ్జి , శ్రీ సున్నం.రాజయ్య లకు ఘన నివాళులు సమర్పించారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించి ఎండిఓ ఆఫీసులో ఎన్నికల అధికారి వద్ద కూటమికి చెందిన 3 పార్టీల అభ్యర్థులు నామినేషన్లుసమర్పించచారుసిపిఐఎం జిడిపి పార్టీల మద్దతుతో పట్టణ ప్రజల ఆశీర్వాదంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిచి భద్రాచలం సర్పంచిగా పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తానని సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ తెలిపారు.రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందని అక్రమ ఇసుక వ్యాపారం తప్ప స్థానిక శాసన సభ్యులు చేసింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. భద్రాచలం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రచించి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. రామాలయ అభివృద్ధితోపాటు భద్రాచల పట్టణాన్ని ముంపు నుండి కాపాడుకునేందుకు కరకట్ట పునర్ నిర్మాణ పనులకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అమరవీరుల స్ఫూర్తితో నిస్వార్థ పాలనను





అందిస్తామని, పార్టీల నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసిపిఐఎం రాష్ట్రనేతలు ఏ.జే రమేష్ టిఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలంశాస నసభ్యులుగా పనిచేసి ఏ ఒక్క అవినీతి మరక లేకుండా నిజాయితీ పాలన అందించిన అమరవీరులు కుంజా బుజ్జి సున్నం రాజయ్య స్ఫూర్తితో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో అవినీతి రహిత పాలనను అందిస్తామని ఎంబీ నర్సారెడ్డి స్పష్టం చేశారు. సిపిఐ ఎం ప్రజా ప్రతినిధులు ఉన్న కాలంలోనే భద్రాచలం పట్టణానికి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల మంచినీటి ట్యాంకులు నిర్మించబడ్డాయని ఏడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని కేవలం ఇసుక అక్రమ రవాణా తప్ప వారు చేసిన అభివృద్ధి ఏమీ లేదని కూటమి నేతలు విమర్శించారు.కుల మతాలకు అతీతంగా కలిసి ఉండే భద్రాచలం పట్టణంలో బిజెపికి స్థానం లేదని విభజన రాజకీయాలు చేసే కూటమిని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం అభ్యర్థులు బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకటరామారావు సున్నం గంగ కుంజ శ్రీనివాస్ రావు ఇరపఅనసూయ తో పాటు టిఆర్ఎస్ నాయకులు ప్రమోద్ కుమార్ తుమ్మలపల్లి ధనేశ్వరరావు రామకృష్ణ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేలు సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు లీలావతి జ్యోతి అజయ్ కుమార్ కొలగాని రమేష్ చుక్క మాధవరావు తదితరులు పాల్గొన్నారు

## దివ్యభాల విద్యాలయం ఘనంగా కలర్స్ డే వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.29)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనాజిపురం గ్రామ పరిధిలో గల దివ్యభాల విద్యాలయం ఇంగ్లీష్ మీడియంలో కలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఫౌండర్ కాటరాజులు ముఖ్యఅతిథిగా హాజరై కలర్స్ గురించిన ప్రాధాన్యత వివరించారు.విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై వివిధ ఆటల్లో పాల్గొని విజేతలుగా నిలవడం జరిగింది.గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతుల ప్రధానంతో పాటు మొక్కలను ఇవ్వడం జరిగింది.వారితో పాటు పాఠశాల కరస్పాండెంట్ కాట చిన్నప్ప మరియు ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థులు నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 29



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి నివాసంలో ఉప్పలపాడు గ్రామ పంచాయితీకి చెందిన సర్పంచ్ ఉప సర్పంచ్ అభ్యర్థులను ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి మురళి రెడ్డి సమక్షంలో నిర్ణయించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పానుగోతు వెంకన్న ని, ఉప సర్పంచ్ అభ్యర్థిగా కోడి చిన్న వీరన్న ని మరియు వార్డ్ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏక గ్రీవంగా నిర్ణయించుకోవడం జరిగింది. అనంతరం గ్రామస్తుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి మురళి రెడ్డి ని బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోడి పెద్ద వీరన్న, గాడుదుల కేతామల్లు,మిక్కు, పానుగోతు వెంకన్న, కోడి చిన్న వీరన్న, హరికృష్ణ రెడ్డి,వల్లపు మురళి, ఎస్.కె బాబా, రాంచంద్రు,లింగయ్య, వీరన్న, బిచ్య, రాజు, భాస్కర్, కుమార్, ఖబీర్, వీనోద్, వీరబోయిన సంపత్, లాలీ, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఆమరణ దీక్షకు 16 ఏండ్లు..

**●తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు..**

**●బానోత్ శంకర్ నాయక్..మాజీ ఎమ్మెల్యే**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 29

మహబూబాబాద్ జిల్లా

దీక్షా దివాస్ సందర్భంగా మహబూబాబాద్ లోని జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ...తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో.. అని కేసీఆర్ సింహగర్జన చేసి ఆమరణ నిరాహారదీక్షకు పూనుకున్న రోజు.'ఈ బక్కోడితో ఏమైద్దిలే' అంటూ హేళన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచిన రోజు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పోరు.. రాత్రిపూట కొనసాగుతున్న నామినేషన్లు

### సిద్ధాపూర్ కేంద్రంలో బారులు తీరిన అభ్యర్థులు

తాండూరు గ్రామీణ: వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో సర్పంచి, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 7గంటలు దాటినా కొనసాగుతోంది. జినుగుర్తి క్లస్టర్ కేంద్రంలో జినుగుర్తి, సంకిరెడ్డిపల్లి, ఉదండాపూర్, గుండ్లమడుగుతండా, మైసమ్మతండా అభ్యర్థులు, సిరిగిరిపేటలో అల్లాపూర్, సిరిగిరి పెట్, వీరారెడ్డిపల్లి, రాంపూర్, రాంపూర్ తండాకు చెందిన అభ్యర్థులు నామపత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పిస్తున్నారు. పదుల సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 గంటల వరకు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామపత్రాల దాఖలుకు అనుమతిస్తున్నారు.

### సిద్ధాపూర్ కేంద్రంలో బారులు తీరిన అభ్యర్థులు

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ కేంద్రంలో సాయంత్రం 6 గంటలు దాటినా నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. నామపత్రాలు దాఖలు చేసేందుకు అభ్యర్థులు వరుసలో ఉన్నారు. సాయంత్రం 5గంటల లోపు వాచ్చిన వారికి అధికారులు టోకెన్లు జారీ చేశారు.

## జిలుగుల సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేస్తున్న అభ్యర్థి రావుల మాధురి (అలేఖ్య)

ఎల్కతుర్తి నవంబర్ 29 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేస్తున్న అభ్యర్థిగా రావుల మాధురి (అలేఖ్య) శనివారం నామినేషన్ దాఖలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును రావుల మాధురి తెలిపారు. గ్రామంలో నూతన,సీసీ రోడ్ల విస్తరణ, పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి పలు ప్రాధాన్య కార్యక్రమాలను ప్రత్యేక దృష్టితో అమలు చేస్తామని చెప్పారు. గ్రామ ప్రజల అవసరాలను ముందుంచి అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, ఏనాడు లేని విధంగా జిలుగుల ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానని ఆమె అన్నారు. గ్రామంలో శుద్ధి చేసిన త్రాగునీటి సరఫరా ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు పల్లె ప్రగతి



కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం స్వచ్ఛ గ్రామం హరిత గ్రామం లక్ష్యాలతో విస్తృతంగా చెట్ల నాటడం వంటి కార్యక్రమాలను చేపడతామన్నారు. గ్రామంలో యువత కోసం క్రీడా సదుపాయాలు మహిళల కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం వృద్ధులు మరియు వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ చర్యలు అమలు చేస్తామని కూడా తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలన్నింటికీ హుస్నాబాద్ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ సహకారంతో అందిస్తారని నమ్మకం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సత్ఫలితాలు అందిస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్ రెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, పెద్ది శ్రీపాల్ రెడ్డి, పోతు లింగారెడ్డి, రావుల ప్రదీప్ గౌడ్,యాదవ సంఘం అధ్యక్షుడు కుక్కల చంద్రయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

## విత్తన చట్టం-2025 ముసాయిదా పై సదస్సులో ఉద్రిక్తత

- హనుమకొండ భీమారం రైతు వేదికలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో
- అధికారులు-రైతుల మధ్య వాగ్వాదం
- రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో

ఎల్కతుర్తి నవంబర్ 29(జనసముద్రం)

హనుమకొండ జిల్లా భీమారం రైతు వేదికలో శు క్రవారం నిర్వహించిన “విత్తన చట్టం%-%2025” ముసాయిదా పై రైతుల అభిప్రాయాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్రిక్తత నెలకొంది. సమావేశానికి



వచ్చిన రైతులకు ముసాయిదా చట్టం కాపీలు ఇవ్వాలని ముందుగా ప్రకటించినప్పటికీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కేవలం నాలుగు మాత్రమే ప్రింట్ తీసి వాటిని తమ సిబ్బందికే అందించారు. రైతులకు కాపీలు ఇవ్వకుండా కేవలం పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కొనసాగించడంతో రైతుల అసంతృప్తి వ్యక్తమైంది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు హింగ భాస్కర్ ప్రశ్నిస్తూ..రైతులకు ముసాయిదా చట్టం కాపీలు ఇవ్వకపోతే వారు ఎలా అభిప్రాయాలు చెబుతారు? ఎప్పుడు ఇస్తారు?” అని డిమాండ్ చేశారు. ప్రశ్నలకు రైతుల మద్దతు లభించగా అధికారులు తర్వాత ఇస్తాం అంటూ నిర్లక్ష్యంగా స్పందించినట్టు వెల్లడైంది. అంతేకాక, ప్రశ్నించిన రైతులను వ్యవసాయ శాఖ అధికారుల్లో ఒకరైన శ్రీనివాస్ బెదిరించినట్లు రైతులు ఆరోపించారు.

రైతుల అభిప్రాయాలు సేకరించడానికే మీటింగ్ పెట్టారా? లేక అధికారుల ఇష్టం ఉన్నది రాసుకునేందుకా అంటూ హింగ భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతు రక్షణ సమితి డిమాండ్ చేసింది.

## కెసిఆర్ చేసిన దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

**-మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.29)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీలో దీక్షా దివస్ సందర్భంగా మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నోజిగూడ ఫ్లైఓవర్ వద్ద కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని కఠిన దీక్ష చేయడం వలన ఈరోజు ఆయన చేసిన దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర సిద్ధించిందని ఆయన అన్నారు. పాలకుల దయా దక్షిణాల మీద తెలంగాణ రాలేదని,కెసిఆర్ పోరాట పటిమ ఫలితంగానే సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్ర సిద్ధించిందని ఆయన





అన్నారు. శనివారం రోజున దీక్షా దివస్ సందర్భంగా ఒక పిలుపుతో ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చినా కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి,సింగిరెడ్డి సాయిరెడ్డి,చింతల రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి,సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి,నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి,సామల బుచ్చిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,నర్రి కాశయ్య,రాఘవేందర్ రెడ్డి,షబ్బీర్ అలీ,కేఎం రెడ్డి,సంతోష్,అబ్బావతిని నరసింహ,కొమ్ము ప్రశాంత్,మీసాల రాజేష్,ఉద్యమకారుడు అయోధ్య రామయ్య,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి నాయకులు.

పుల్లల చెరువు,నవంబర్ 30
జనసముద్రం న్యూస్.

మండలం లోని గారపెంట చెంచుగూడెం కు చెందిన వైసిపి నాయకులు బొజ్జాశ్రీనివాసులు (చిన్ని) ఇంటికి శుక్రవారం అర్ధరాత్రి నిప్పుపెట్టారు .ఈ ప్రమాదంలో శ్రీనివాసులు కు చెందిన 1.50 రూపాయల నష్టం జరిగింది. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వైసిపి నాయకులు బొజ్జా శ్రీనివాసులు ను పరామర్శించి,ప్రమాద కారణాల ను అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. చిన్ని



కుటుంబానికి వైసిపి నాయకులు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అదే చెంచుగూడెం కు చెందిన బొజ్జా. ముసలయ్య( ముని) కడుపు నొప్పితో బాధపడుతూ విశ్రాంతి తీసుకుంటున్న బొజ్జా. ముసలయ్య(ముని) ను వైసీపీ నాయకులు పరామర్శించారు. ముసలయ్య ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్లకుంట. జానకీరఘు,గారపెంట సర్పంచ్ తాటి .శ్రీనివాసులు,మండల యూత్ అధ్యక్షులు కంచర్ల. దినేష్,గారపెంట వైసిపి అధ్యక్షులు వీరయ్య,కంచర్ల. ఏడుకొండలు,దూదేకుల. ఖాసీం వలి, బడిపాటి. ఆనందరావు,గారపెంట వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సురేంద్రబాబు.

కుందుర్పి నవంబర్29,
జనసముద్రంన్యూస్:

ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి గన్నే పురుషోత్తం ఈ ఏడాది జనవరి 19న మృతి చెందటంతో భార్య పుష్పలత, వారి ఇద్దరి పిల్లల భవిష్యత్తే పెద్ద ప్రశ్నగా నిలిచింది. తండ్రి కోల్పోయిన ఆ పిల్లల కళ్లలో చదువు కొనసాగుతుందా అనే భయం స్పష్టంగా కనిపించింది.

ఈ పరిస్థితిని గుర్తించిన స్థానికులు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అల్లుడు అవినాష్ కి పురుషోత్తం కుటుంబ ఆర్థిక పరిస్థితులను వివరించారు. ఇదే విషయాన్ని అవినాష్ తన మామ ఎమ్మెల్యే సురేంద్రబాబు గారికి చేరవేశారు. స్థానిక జర్నలిస్టులు కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రాజకీయ భేదాభేదాలు పట్టించుకోకుండా ముందుకొచ్చి మీ



పిల్లవాడి చదువును నేను చూస్తాను%%% కాలేజ్ ఫీజులన్నీ నేను భరిస్తాను అని హామీ ఇవ్వడం ఆ కుటుంబానికి కొత్త నమ్మకంగా మారింది. బెంగళూరు లో చదువుతున్న నిఖిల్ బిటెక్ చదువుకు తక్షణ సాయంగా రూ. 250000 అందించారు.

ఈ ఆపద్బాంధవ సహాయానికి గుర్తుగా పురుషోత్తం భార్య పుష్పలత, సోదరి గంగరత్న,అల్లుడు, కుమార్తె ఎమ్మెల్యే సురేంద్రబాబు ని కలసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఆ సందర్భంలో అమ్మాయి చదువుకు కూడా కావాల్సిన బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు భరోసా ఇవ్వడం ఆ కుటుంబాన్ని మరింత భావోద్వేగానికి గురిచేసింది.

## డిసెంబర్ 2న దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు,

**మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 29:

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 2వ తేదీన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.ల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. పాటల పోటీలలో పాల్గొనదలచిన దివ్యాంగులు సదరం / యు డి ఐ డి, ఆధార్ కార్డులను తీసుకొని డిసెంబర్ 2వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని, మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు మంచిర్యాల జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## ఊరి కోసం.. ఉద్యోగాలు వదిలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 29

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలం సోమ్లాతండా గ్రామపంచాయతీకి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్న భూక్యా కౌసల్య అంగన్వాడీ టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆమె మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా



మురళీనాయక్ సోదరుడు దళ్సింగ్ సతీమణి కౌసల్య గత 37 సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్గా విధులు నిర్వహించే ఈ రోజు రాజీనామా సమర్పించారు.

లక్ష్మతండా గ్రామపంచాయతీకి కాంగ్రెస్ పార్టీ మద్ద తుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్న బోడ నీల కూడా అంగన్వాడీ ఆయా ఉద్యోగానికి రాజీనామా సమర్పించారు.

ఉమ్మడి గ్రామపంచాయతీ పార్వతీగిరి గ్రామం నుంచి ఇద్దరు అంగన్వాడి టీచర్లు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రజలు గొప్పగా చూస్తున్నారు.

అదేవిధంగా ఈ ఇద్దరు మహిళలు కావడంతో ఉద్యోగాలు త్రుణపాయంగా వదిలి ప్రజాసేయస్ కోసమే ముందుకు వచ్చి చేస్తున్న వీరిని ఎలాగైనా గెలిపించి అధిష్టానానికి పంపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో ఘనంగా దీక్ష దివస్

జనసముద్రం న్యూస్ జన సముద్రం న్యూస్ నవంబర్ 30 సూర్యాపేట జిల్లా





హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జనిగ సందీప్ గారు మాట్లాడుతూ 2009 నవంబర్ 29న చేసిన కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలనే తెలంగాణ రాష్ట్రం వచ్చినందని, ఈ రాష్ట్ర సిద్ధించడానికి ముఖ్యమైన ఘట్టమని ఆయన అన్నారు,

BRS పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగినది, ప్రజలకు మరియు విద్యార్థులకు చాలా రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరియు విద్యార్థిలను అసలు పట్టించుకోవడం లేదన్నారు, పేద విద్యార్థులు స్కాలర్షిప్ల డబ్బులు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, జాబ్ క్యాలెండర్ అని వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి గారు ఇంతవరకు ఒక ఉద్యోగం కూడా కొత్తగా నోటిఫికేషన్ రిలీజ్ చేయదు అన్నారు, ఈ విధంగా విద్యార్థుల మరియు నిరుద్యోగులతో జీవితాలతో చలగాటం ఆడుతుంది అన్నారు, తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొండ సాయిచరణ్ , జనీగ నరసింహ, నరేష్,గోపి, మహేష్, లక్ష్మణ్, రమేష్, సంతోష్, శివ, రామచంద్, రాము, మోహన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# వైకాపా సానుభూతి మాటలు తప్ప ...అభివృద్ధి చేసింది శూన్యం

### అభివృద్ధికి ప్రాణం పోసిన కూటమి ప్రభుత్వం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 29**

గత వైకాపా ప్రభుత్వ హయాం లో అన్నమయ్య జిల్లాలో జరిగిన అభివృద్ధి శూన్యం మని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అభివృద్ధి కి ఏమాత్రం కృషి చేయని వైకాపా నాయకులకు ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పినా బుద్ధి రావడం లేదు. అభివృద్ధి చేశామంటూ శూన్య మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఇంకా మానుకోవడం లేదు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అన్నమయ్య జిల్లాలో అభివృద్ధిని పరుగులు పెట్టించాం.గత ప్రభుత్వ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా పని చేసిన వారు,వారి అనుచరులు 30 వేల ఎకరాల ప్రభుత్వ భూములను కొట్టేసిన విషయాన్ని నిగ్గు తేల్చి ప్రజల ముందు ఉంచాం.ప్రజలు ఛీ కొడుతున్న విషయాన్ని మరిచి సానుభూతి మాటలతో మళ్లీ ప్రజలను మభ్య పెట్టే మాటలు చెప్పే ప్రయత్నం చేయడం వారి చేత గాని తనానికి నిదర్శనం. మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజల నమ్మే స్థితిలో లేరు. జిల్లా కేంద్రానికి మీరు చేసింది ఏమీ లేదు.జిల్లా కేంద్రం పేరు చెప్పుకొని చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను కొట్టేసిన ఘనత మీకు దక్కింది.

అన్నమయ్య జిల్లా ఏర్పాటు సమయంలో శాస్త్రీయంగా చేసి ఉంటే ఈరోజు మదనపల్లె జిల్లా ఏర్పాటు అయ్యేది కాదు. జిల్లా కేంద్రం తరలి పోతోందని విష ప్రచారం చేశారు.జిల్లా కేంద్రం మార్పు లేకపోవడం తో ఇప్పుడు మీకు మింగుడు పడడం లేదు.

రాయచోటికి ఏదో చేశానని గొప్పలు చెప్పుకుంటున్నావ్ జిల్లా కలెక్టరేట్ కేటాయించిన భూములను కొట్టేయాలని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు. మీలాగా దస్త్రం కదలక ముందే ప్రచారం చేసు కోవడం లాంటి సంస్కృతి మాది కాదు.చేసిన పనినే ప్రజలకు చూపించి చెబుతాం.లి

లిమీ హయాం లో ఒక రోడ్డు కూడా వేయలేక పోయారు. గుంతల రోడ్ల తో ప్రజలు పడిన అవస్థలు వర్ణనాతీతం.తాగు సాగు నీరు పేరు చెప్పి గండికోట స్కీంను నిధులు లేక అర్ధాంతరంగా ఆపేశారు కేవలం కమిషన్ల కోసం పనులు చేశారని ఎద్దేవా చేశాడు

# జన సముద్రం న్యూస్ కు విశేష స్పందన

### మగ తోడు లేని మహిళల మేకల ప్రాణాలు కాపాడండి

### బాధితులు=బల్లాపురం. సుబ్బలక్ష్మమ్మ

### బల్లాపురం. రమ్య


జనసముద్రం

మగ తోడు లేని మహిళల మేకల ప్రాణాలు కాపాడండి
బాధితులు:-బల్లాపురం. సుబ్బలక్ష్మమ్మ ,బల్లాపురం. రమ్య



వచ్చిన వార్తకు మండల పశు వైద్యాధికారి వారి సిబ్బందితో కలిసి మగ తోడు లేని మహిళల మేకలను పరీక్షించి టీకాలు వేసి సంబంధించిన వ్యాధులకు సంబంధించిన మందులను అందించి ఒంటరి మహిళలను ఆనందపరిచారు

మేకలే జీవనాధారంగా బ్రతుకుతున్న ఆ మహిళలకు పశు వైద్య బృందం వైద్యులు తమ ఇంటికి వచ్చి వైద్యం అందించడంతో వారి ఆనందానికి అవధులు లేవు అలాగే ప్రభుత్వము లేదా పేరున్న దాతలు ఆ కుటుంబానికి మరణించిన మేకల స్థానంలో మేకలు కొనుగోలు చేసుకొనుటకు ఆర్థిక సహాయం అందించాలని మేకలను సందర్శించి వారికి ధైర్యం తెలిపి ఆ కుటుంబానికి అండగా నిలుచుటకు నియోజకవర్గంలోనే మంచి పేరున్న దాతల దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా దాతలు ముందుకు వచ్చే విధంగా మీకు సహాయం చేస్తామని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆ కుటుంబానికి మగ తోడు లేని ఆ మహిళలకు ధైర్యం చెప్పారు.

## ఉద్యోగం విరమణ సన్మానోత్సవ అభినందన

## సభఉద్యోగం విరమణ సన్మానోత్సవ అభినందన సభ



**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ క రిపోర్టర్ అలవాల రవి**

గత 30 గత 38 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థి విద్యార్థినీ లను ఉన్నత విద్యావంతులుగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన శ్రీమతి లక్ష్మీ భవాని స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ అభినందన సభ ఈరోజు హుజూర్నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ఎస్పి క్యాంపు నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీరెల్లి శ్రీనివాస్ రెడ్డి సైదా నాయక్ సీత వారి గూడెం జెడ్పిఎస్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయు శ్రీమతి సుహాసిని గారు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు రవి చారి జయమ్మ అనుష ప్రియాంక లావణ్య నాగ లత బిందు సైదులు జావిద్ ప్రభాకర్ చిన్నప్ప బేబీ రాణి షమీం పతాంజలి శాస్త్రి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొని శ్రీమతి భవాని చంద్రశేఖర్ దంపతులను ఘనంగా శాల్వా పూలమాలలతో సన్మానించినారు

## సంబేపల్లిలో ప్రైవేట్ వ్యక్తుల స్వాధీనంలో అక్రమంగా ఉన్న 18 ఎకరాల 80 సెంట్ల ప్రభుత్వ భూమిని ప్రభుత్వ పరం చేసుకున్నాం.....

### ....జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్





**రాయచోటి, జనసముద్రం న్యూస్ నవంబర్ 29:**

సంబేపల్లిలో ప్రైవేటు వ్యక్తుల స్వాధీనం అక్రమంగా ఉన్న 18 ఎకరాల 80 సెంట్లు ప్రభుత్వ భూమిని ప్రభుత్వ పరం చేసుకున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.... 2024లో ప్రభుత్వ స్థలాలు ప్రైవేటు వ్యక్తుల స్వాధీనంలో ఉన్న అంశంపై సంబేపల్లి తాసిల్దార్ ఇచ్చిన నివేదిక పై... సంయుక్త కలెక్టర్ కోర్టులో సమగ్ర విచారణ చేపట్టామని పేర్కొన్నారు. సంబేపల్లిలో 18 ఎకరాల 80 సెంట్ల ప్రభుత్వ భూమి... గౌతమ్, శంకర్ నారాయణ రెడ్డి, శివగంగ, ఉదయ్ కుమార్ రెడ్డిల స్వాధీనంలో అక్రమంగా ఉంచుకున్నారని, వారికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించనప్పటికీ అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్నారని ఇచ్చిన తాసిల్దార్ నివేదికపై జిల్లా సంయుక్త కలెక్టర్ కోర్టులో విచారణ చేపట్టగా.... ప్రభుత్వ స్థలం సదరు వ్యక్తుల ఆధీనంలో అక్రమంగా ఉంచుకున్నారని తేలిందన్నారు. ఈ ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆన్లైన్ చేసిన అప్పటి తాసిల్దారుపై శాఖ పరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రభుత్వ స్థలాలను నిషేధిత జాబితాలో చేర్చామని, సదరు ప్రైవేటు వ్యక్తుల ఆక్రమణలన్నింటినీ ప్రభుత్వ పరం చేసుకునేలా చర్యలు చేపట్టాలని సంబేపల్లి తాసిల్దారును ఆదేశించినట్లుగా పేర్కొన్నారు. సదరు ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమణలో ఉన్న 14 సర్వే నెంబర్లలోని 18 ఎకరాల 80 సెంట్లు భూమిని వెబ్ ల్యాండ్ లో ప్రభుత్వ పరం చేసినట్లుగా పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులు,ఉపాధ్యాయనిలకు ఆటల పోటీలు.

**పుల్లల చెరువు,నవంబర్ 30 జనసముద్రం న్యూస్.**



మండలంలోని పిడికిటివానిపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులకు మండల స్థాయిలో ఆటల పోటీలు శనివారం జరిగాయి.ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారులు వెంకతభాస్కర్,ఇందిరా ప్రసాద్ లు రిబ్బన్ కత్తిరించి ఆటల పోటీలను ప్రారంభించారు.ఉపాధ్యాయులకు క్రికెట్,ఉపాధ్యాయనిలకు త్రోబాల్ పోటీలను నిర్వహించారు.మండల,నియోజకవర్గ,డివిజన్,జిల్లా స్థాయిలో ఆటల పోటీలు జరుగుతాయని ఎంఈవో లు తెలిపారు.

# మాజీ సర్పంచ్ మృతి

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ నవంబర్ 29**



ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం చియ్యవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పని చేసిన కనపర్తి. పద్మమ్మ, కనుపర్తి. సుబ్బారాయుడు గారి ధర్మపత్ని/ భార్య /కనపర్తి.పద్మమ్మ అనారోగ్య, అనారోగ్యంతో 29-11-2025 ఉద్యమం 9, గంటలకు స్వర్గస్తు లైనారు, 30-11-2025 సాయంత్రం 3 గంటలకి చియ్యవరం గ్రామపంచాయతీ, మొలకల పోడు గ్రామము నందు దహనక్రియలు జరుగుతాయని అని వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలు మరియు విశ్రాంత పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ విశ్రాంత విజిలెన్స్ తనిఖీ అధికారి దేవరపల్లి. సుబ్బరాయుడు తెలిపారు మరిన్ని వివరాలకు క్రింది ఫోన్ నెంబర్ సంప్రదించాలి 9985033288

## ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కరించాలి

### రెడ్డెయ్య యాదవ్, పోలి రెడ్డి సుబ్బారెడ్డి, ఉమాపతి రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ నవంబర్ 29**



లక్కిరెడ్డి పల్లె మండలం స్థానికి తాసిల్దార్ని మర్యాద పూర్వకంగ కలసి దుశ్శాలువాతో సన్మానించి పూలబుకె రాష్ట్ర అడవి అభివృద్ధి చైర్మన్ ఎర్రగొల్ల రెడ్డయ్య యాదవ్, మాజీ డిసిసి చైర్మన్ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి అందచేసినారు అనంతరం లక్కిరెడ్డి పల్లె మండలం అన్ని గ్రామాల పంచాయతీ లలో భూ సమస్య లు ,దారి సమస్యలు ,రేషన్ కార్డు ల సమస్యలు చాల ఎక్కువ గా ఉన్నాయని పేదప్రజలు రోజు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాలంటే ఇబ్బంది పడుతున్నారనీ ఇలాంటి సమస్యలు త్వరగా పరిష్కరించాలి తాసిల్దార్ ని టిడిపి నాయకుల తో కలసి కోరినారు..

## విద్య శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు.

**దొనకొండ నవంబర్ 29 జన సముద్రం :**

### మండల కేంద్రంలో స్థానిక జెడ్ పి హెచ్ హై స్కూల్ లో



చరిత్రలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు,మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలు నిర్వహించడానికి పూనుకుంది.అందులో భాగంగా ఈ రోజు దొనకొండ మండల స్థాయి పోటీలు విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొనకొండ లో జరిగాయి.ఈ కార్యక్రమానికి మండల విద్యా శాఖాధికారులు సాంబశివరావు ,అమీర్ మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది...మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేక సమావేశం





### ఎం.పీ.డీ.ఓ. సగిలి. విజయరావు ఆధ్వర్యంలో

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా, జిల్లా పంచాయతీ అధికారి , ఓబులవారిపల్లి మండలం,మండలం పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం నందు మండలం నందలి అందరూ పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో ఈ కింద కనపరిచిన అంశాలను రివ్యూ చేయడం జరిగినది.1. రాబోవు తుఫాన్ ని దృష్టిలో పెట్టుకొని అందరూ హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలియజేయడం జరిగినది 2. స్వర్ణ పంచాయితీలో 100% ఆధార్లను మొబైల్ నెంబర్లను ఎంటర్ చేయాలని చెప్పడం జరిగింది3. ఇంటి పన్నులను ఆన్లైన్ ద్వారానే వసూలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో మాన్యువల్ గా చేయకూడదని ఆదేశించారు 4. సకాలంలో స్వామిత్వ కార్యక్రమాలను పూర్తి చేయాలని చెప్పడం జరిగినదిప్రత్యేక సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ,డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి , అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**జనసముద్రంన్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్,నవంబర్ 29**

కాంగ్రెస్ పార్టీ లో చేరిన శాభాష్ పల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పలువురు మాజీ ఉప సర్పంచులు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం శాభాష్ పల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అభిమన్యు యాదవ్ మాజీ ఉప సర్పంచ్ లు తిరుపతి యాదవ్ లింగ మల్లేష్ నాంపల్లి పండుగ నాయకులు చంద్రగిరి మల్లేష్ అర్జున్ యాదవ్ శివ యాదవ్ జలంధర్ దేవయ్య నాగరాజు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ లో చేరారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు స్వాగతించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య మాజీ సర్పంచ్ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో తల్లి కొడుకుల ఆత్మహత్య



**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ నవంబర్ 29**

మానసిక స్థితి బాగాలేక నదిలో దూకిన తల్లి ఆవేదనతో అదే నదిలో దూకి కొడుకు(పోలీస్ కానిస్టేబుల్) ఆత్మహత్య సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ తన తల్లి మంచికట్ల లలిత(56)తో నివాసం ఉంటున్న అభిలాష్(34) అనే వ్యక్తి గురువారం విధులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి తల్లి కనిపించకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురైన అభిలాష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గాలింపు చర్యలు మొదలుపెట్టిన పోలీసులు శుక్రవారం ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని మానేరు నదిలో లభించిన మహిళ మృతదేహం తన తల్లిదేనని గుర్తించి తీవ్ర మనస్తాపానికి గురయ్యి బంధువుల ముందు అదే నదిలో దూకేసిన అభిలాష్ దాదాపు రెండు గంటల పాటు గాలింపు చర్యలు చేసిన అనంతరం అభిలాష్ మృతదేహాన్ని వెలికి తీసిన ఎస్డీఆర్ఎఫ్ బృందాలు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే

**జగిత్యాల నవంబర్ 29 జనసముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల పట్టణ కేంద్రంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# ఖేలో ఇండియా బాక్సింగ్ పోటీలకు జాతీయ రిఫరీగా దండు కిరణ్ సాగర్ ఎంపిక!



**జనసముద్రం న్యూస్, ,విశాఖపట్నం,నవంబర్30,**

విశాఖపట్నం: దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక క్రీడా పోటీలైన ఖేలో ఇండియా ఇంటర్ యూనివర్సిటీస్ గేమ్స్ - 2025 లో జరిగే బాక్సింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రముఖ జాతీయ బాక్సర్ దండు కిరణ్ సాగర్ రిఫరీగా ఎంపికయ్యారు. ఈ ఎంపిక రాష్ట్రానికి, ఆయన పనిచేస్తున్న ఈస్ట్ కోస్ట్ రైల్వేకు ఎంతో గర్వకారణమని ద్రోణాచార్య అవార్డీ, ప్రముఖ బాక్సింగ్ కోచ్ శ్రీ ఐ. వెంకటేశ్వర్రావు గారు మరియు విశాఖపట్నం జిల్లా బాక్సింగ్ కార్యదర్శి శ్రీ బి. అప్పన్నరెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు.

ఖేలో ఇండియా ఇంటర్ యూనివర్సిటీస్ గేమ్స్ - 2025 బాక్సింగ్ పోటీలు రాజస్థాన్‌లోని భరత్‌పూర్ వేదికగా డిసెంబర్ 01, 2025 నుండి డిసెంబర్ 05, 2025 వరకు జరగనున్నాయి. ఈ జాతీయస్థాయి పోటీలకు రిఫరీగా కిరణ్ సాగర్ సేవలు అందించనున్నారు. కిరణ్ సాగర్ ప్రస్తుతం ఈస్ట్ కోస్ట్ రైల్వేలో చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న దండు కిరణ్ సాగర్, ఒకప్పుడు అంతర్జాతీయ బాక్సర్‌గా కీర్తి గడించారు. ఆయన వరల్డ్ బాక్సింగ్, ఆసియాన్ బాక్సింగ్ పోటీలతో సహా మొత్తం ఎనిమిది అంతర్జాతీయ స్థాయి టోర్నమెంట్‌లలో పాల్గొని దేశానికి పతకాలు సాధించారు. జిల్లా, రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ వేదికపై నిలబెట్టిన ఆయన కృషిని విశాఖపట్నం బాక్సింగ్ సంఘం ప్రత్యేకంగా అభినందించింది.

కిరణ్ సాగర్ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ దండు నాగేశ్వరావు గారి కుమారుడు కావడం విశేషం.

# మనం పెట్టిన అర్జీకి రిప్లై రావడం జరిగింది : పల్నాడు శ్రీను

## పల్నాడు శీను ని కలిసిన నరసరావుపేట ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 29:**

నరసరావుపేట ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి ఏఈ నన్ను కలవడానికి శిరిగిరిపాడు వచ్చారని వరికపూడిసెల జలసాధన సమితి సభ్యులు పలనాడు శీను శనివారం తెలియజేశారు. అలాగే పర్మిషన్లు పూర్తి అయిన తర్వాత వరికెపుడిసెల పనులు మొదలు పెడతాము అని ఏఈ నాకు సమాధానం చెప్పటం జరిగిందన్నారు.పల్నాడు శ్రీను మాటల్లో...తర్వాత నా సమస్యకు సమాధానం చెప్పినట్లు, నా సమస్య తీరినట్లు సంతకం పెట్టమని అడిగారు



నా సమస్య ఎప్పుడూ తీరవచ్చు అని సమాధానం చెప్పారే కానీ నా సమస్య తీరలేదని చెప్పాను.వరికెపుడిసెల పనులు మొదలు అయితేనే నా సమస్య తీరినట్లు అని చెప్పాను. దానికి ఆయన ఆ విషయమే రాసి సంతకం పెట్టమని కోరారు.

**నా సమస్య తీరలేదు : పల్నాడు శ్రీను**

వరికపుడిసెల పనులు మొదలు పెడితేనే నా సమస్య తీరినట్లు. త్వరగా పనులు మొదలు పెట్టమని కోరుకుంటున్నాను"అని ఆ పేపర్ మీద రాసి సంతకం పెట్టడం జరిగింది.

నన్ను కలిసి నాతో సంతకం తీసుకున్నట్లుగా నాతో ఒక ఫోటో కూడా తీసుకున్నారు.

ప్రతి ఒక్కరూ ఈ విధంగా 1100 ద్వారా అర్జీ నమోదు చేసి, సమస్య ఇంకా తీరలేదు అని రాసిన తర్వాతే సంతకం పెట్టమని కోరుతున్నాను అని శ్రీను తెలిపారు.

# తెలుగు జాతి గర్వించదగ్గ యుగ పురుషుడు గురజాడ అప్పారావు




**జనసముద్రం న్యూస్,మహారాణిపేట,విశాఖపట్నం,నవంబర్30,**

తెలుగు జాతి గర్వించదగ్గ సంఘసంస్కర్త, మహా కవి,యుగ కర్త గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సమాజాని చైతన్య పరిచారు అని గురజాడ సాంస్కృతిక వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు దండు నాగేశ్వరరావు చెప్పారు,మహాకవి గురజాడ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం3-30 గంటలకు నిర్వహిస్తున్నామని చెప్పారు,, ఈ కార్యక్రమానికి మాజీ ఉత్తరాంధ్ర ఏం ఎల్ సి ఎం వి ఎస్ శర్మ ,వి ఎస్ పద్మనాభ రాజు, జి ఎస్ రాజేశ్వరరావు, తది తరులు హాజరు అవుతారని చెప్పారు,, ఈ కార్యక్రమం సందర్భంగా కళాకారులచే పలు సాంకృతిక కళారూపాల ప్రదర్శన జరుగుతుందని చెప్పారు,కాబట్టి ప్రజలు కళాభిమానులు, కళాపోషకులు, కళాకారులు,కవులు,విద్యార్థిని విద్యార్థులు,యువతి యువకులు హాజరయి గురజాడ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు,,

# రైతన్నల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం.

**- గుడివాడ మండలంలో 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాము**

**- దొండపాడు పరిసర గ్రామాల రైతులతో సమావేశమై... పంచ సూత్రాల ప్రయోజనాలు వివరించిన ఎమ్మెల్యే**

**జనసముద్రంన్యూస్గుడివాడప్రతినిధి. నవంబర్.29.**

రాష్ట్రంలోని రైతన్నలకు మేలు చేసి, వ్యవసాయాన్ని మరింతలాభసాటిగామార్చేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలను ప్రవేశపెట్టిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పంచ సూత్రాలపై గ్రామ గ్రామానరైతాంగానికిఅవగాహనకల్పిస్తున్నామన్నారు. రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా... మీకోసం' కార్యక్రమాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో నిర్వహించారు. అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాలమద్దతు..అనే పంచ సూత్రాలపై రైతులకు ఎమ్మెల్యే రాము రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు



"రైతన్న సేవలో – మన మంచి ప్రభుత్వం" ప్రచార పత్రికలను పంపిణీ చేశారు.

అనంతరం ఎమ్మెల్యే రాము రైతులను ఉద్దేశించి మాట్లాడారు..వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికొదిలేసి రైతన్నను రోడ్డుపాలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుకు చేయాల్సిన మేలు చేయకపోగా, వరుస వైఫల్యాలతో వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయేలా చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎంచంద్రబాబునాయకత్వంలోనికూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకెళ్తుందన్నారు.వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసి, రైతుకు స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రభుత్వంరూపొందించినపంచసూత్రాలుఅన్నదాతలు అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.

అనంతరం రైతులకు 30 క్వింటాళ్ల మినుము విత్తనాలు ఎమ్మెల్యే రాము రైతుల ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ, శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, బ్యాంక్ చైర్మన్ మునునూరి రాజేంద్రప్రసాద్, ముత్తినేని అమరబాబు, లింగంనేని వీర బసవయ్య, కుటుంబరావు, తుమ్మల రత్నాకర్ రావు,మెరుగుమాల శ్రీనివాసరావు, మాదాల సునీత, సూరపనేని బ్రహ్మం, ఖాకీ బాబూజీ, గుడివాడ శ్రీను, చోరపూడి బుజ్జిబాబు, ఎంపీడీవో విష్ణు ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏ డి ఏ కవిత, ఏవో అనంతలక్ష్మి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ సౌజన్య, దొండపాడు పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆకాశవాణి, కడప కేంద్రం. ఈనాటి సూక్తి రత్నావళి కార్యక్రమంలో శ్రీ వీణా రాఘవాచార్యులు సూక్తులు




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 29:**

కడప ఆకాశవాణి కేంద్రం లో లో సూక్తి రత్నావళి లో సూక్తి రత్నాలలో శనివారం ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రధాన అర్చకులు మీనా రాఘవాచారి సూక్తులు వినిపించారు.శ్రీ రామ జయ రామ జయ జయ రామ.

ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా శ్రీరామనవమి రోజు మధ్యాహ్నం12గంటలకుకళ్యాణంజరుగుతుంటుంది. మన భద్రాచలం కావచ్చు, ఎక్కడైనా సరే దేవాలయాల్లో. కానీ, ప్రత్యేకంగా ఒక ఒంటిమిట్టలో మాత్రమే వెన్నెల రాత్రుల్లో... చతుర్దశి రాత్రి వెన్నెల కళ్యాణం జరుగుతుంది.

దానిమీద చాలామందికి... మనం చూస్తున్నాము కాకినాడ, విజయవాడ, బాపట్ల, ఇట్లా చెన్నై..అందరు భక్తులు వస్తుంటారు కదా, అందరికీ ఒక సందేహం. ఎందుకు ఇక్కడ అనేది విశేషం. దాని గూర్చి మనము చెప్పుకుంటే...

మామూలుగా మన పెద్దల ద్వారా విన్న విషయాన్ని, అంటే జానపదుల ద్వారా విషయాన్ని మనం వ్యక్తీకరిస్తున్నాం.

రాములవారు మధ్యాహ్నం 12 గంటలకు, నవమి రోజు జన్మించినప్పుడు దేవతలందరూ ఉన్నారని, సూర్యుడు అందరూ ఉన్నారు. ఆ యొక్క వేడుకల్లో సూర్యాస్తమయం 6:00 – 6:30 కు జరిగేనని తప్ప, ఇంకనూ సూర్యుడు అక్కడే ఉండడం ద్వారా చంద్రుడు "నేను లేనే" అనే బాధతో... శ్రీరాముని యొక్క జననం టైంలో నేను లేననే ఒక మనోవేదనతో ఉన్నప్పుడు, రాములవారు గ్రహించి, "సరే, నీ కోసం రా రామచంద్రుడు అని పేరు పెట్టుకోవడం" అని చెప్పడం జరిగింది.

అని అయినప్పటికిని చంద్రుడిలో మార్పు రాలేదు. "సరే, నీ కోసం నేను ద్వాపర యుగంలో రాత్రి 12 గంటలకు జన్మిస్తాను" అని చెప్పడం జరిగింది. అప్పటికిని మార్పు రాలేదు. "సరేనని నీ కోసం ఒంటిమిట్టలో వెన్నెల రాత్రుల్లో నేను కళ్యాణం జరిపించుకుంటాను" అని చెప్పడం ద్వారా 16 కళలు శోభిల్లు చార్ చంద్రుడిలో. అది ఒక కారణమైతే...

సాంప్రదాయబద్ధంగా కన్యాదానం చేయించేవాళ్ళు వివాహం చేయడం సాంప్రదాయం. అట్లాగా ఇక్కడ సీతాదేవి చంద్ర వంశము, వాళ్ళు కళ్యాణం చేస్తున్నారు కాబట్టి, వాళ్ళకు అనుకూల సమయం అదని, అక్కడ వెన్నెల రాత్రిలో కళ్యాణం జరగడం, రాములవారి సూర్య వంశమని... అంటే సూర్యుడు ఆరోగ్య ప్రదాత అని.

"ఆదిదేవ నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర, దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే" అని సూర్య భగవానుడు ఆరోగ్య ప్రదాత. చంద్రుడు మనకు మానసికంగా ఆరోగ్యాన్ని ఇస్తాడట. మనసుకు ప్రతీక చంద్రుడు అని. అందుకే వెన్నెల రాత్రుల్లో ఆ నీరు ప్రవహిస్తూ కొండల్లో వనమూలికల ద్వారా ఒక వైబ్రేషన్ వచ్చేసి మనకు ఆ నీళ్ళల్లో ఒక శక్తి వస్తుంది. ఆ శక్తి చంద్రుని ద్వారా వస్తుంది. అందుకే ఆ చంద్రుడు మనకు మానసికమైన ఆరోగ్యాన్ని ఇచ్చేవాడు, సీతాదేవి చంద్ర వంశం కాబట్టి మనకు ఈ సూర్య చంద్రుల యొక్క అనుగ్రహం కలగాలని ఆ వెన్నెల రాత్రుల్లో మనం తిలకించడం ద్వారా అనాదిగా ప్రతి ఒక్కరు ప్రపంచవ్యాప్తంగా ఎవరైనా సరే ఒంటిమిట్ట కళ్యాణాన్ని తిలకించాలి, వెన్నెల రాత్రుల్లో అనేది ప్రతి ఒక్కరి భావన.

ఈ విధంగా పురాణాల్లో కాశీకి జీవితంలో ఒకసారి పోవాలి అనుకుంటారు, పూర్వకాలం వింటుంటాం. ఆ విధంగా ఒంటిమిట్ట కళ్యాణాన్ని తిలకించాలి. ఒంటిమిట్ట కళ్యాణం నభూతో నభవిష్యతి లాగా అద్భుతంగా నిర్వహిస్తుంటారు. అందులో ఈ మధ్య తిరుమల తిరుపతి దేవస్థానం వచ్చినాక అద్భుతంగా కళ్యాణాన్ని లైవ్ ఇస్తూ చేస్తున్నారు. మనం రేడియోలో గాని చూస్తున్నాము, ఈ యొక్క లైవ్ ప్రోగ్రామ్స్.

ఈ విధంగా భగవంతుడు అందరి జీవితాల్లో ముడుపులుగా వర్ధిల్లాలని, ఆకాశవాణి ప్రతి కుగ్రామంలో గాని పొలం పనులు చేసుకునే వాళ్ళు గాని, కొందరు గాజులు అమ్మే వాళ్ళు గాని, చెట్టు కింద ఉయ్యాల ఊపుకుంటూ వాళ్ళు తొట్టి కట్టుకొని, అందరూ గాని రేడియో పెట్టుకొని ప్రసంగాలు వింటూ... వాళ్ళ జీవితాల్లో వాళ్ళకి ఒక ఉత్సాహం వస్తుంది. ఈ యొక్క ఆకాశవాణి యొక్క సేవలు దేదీప్యమానంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లాలని కోరుకొనుచూ...

ఓం నమో నారాయణాయ.. నమో భగవతే వాసు దేవాయ.

# పాఠశాలకు భూమిని దానం చేసిన పి, గంగమ్మను సన్మానించిన యం,యల్,ఏ,అమిలినేని

**కుందుర్పి , నవంబర్ 29 జనసముద్రం న్యూస్ :**

మండలం కేంద్రమైన కుంలుర్పి గురుకుల పాఠశాలకు మండల కేంద్రానికి చెందిన మండ్లి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు, రామమూర్తి నాయుడు వారి సోదరీ, సజ్జల, పామరాతి ,గంగమ్మ 5 ఎకరాలు భూమి దానం చేసి తన వితరణ స్వభావాన్ని చాటుకున్నారు..

ఈ సందర్భంగా ఆమెకు కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే, అమిలినేని, సురేంద్ర బాబు ఆమెను దుశాలంవ కప్పి నూలు వేసి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన విద్యాలయంకు నిర్మాణంకు కుందుర్పి సమిపంలోనే



ఐదు ఎకరాలును వితరణ లాత పాముురాతి, గంగమ్మ యం,ఎల్,ఏ, అమిలినేనికి, పూలమాలలు వేసి దుశాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె,యల్, ప్రసాద్, మాజీ , టిడిపి యం,పి,టిసి, మల్లి కార్జున



, మండ్లి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు ఎస్ రామ్మూర్తి నాయుడు,బిసి, తిమ్మప్ప, శరత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రీయ సాగుకు పిలుపునిచ్చిన యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి - ఇల్లపల్లిలో రైతన్న-మీ కోసం కార్యక్రమం

**జనసముద్రంన్యూస్:**
**బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, నవంబర్:29**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి గ్రామంలో "రైతన్నా-మీ కోసం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి పాల్గొని కూటమి నాయకులు, రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు,వ్యవసాయ పథకాలపై పూర్తి వివరాలు అందించారు.

ఈ సందర్భంగా రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువులను వాడి ఆరోగ్యకరమైన పంటలు పండించాలనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో రైతులు కీలకపాత్రపోషించాలనిపిలుపునిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న అన్ని సేవలు,సబ్సిడీలు, పథకాలను స్వయంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి వివరించారు.అలాగే సంబంధిత కరపత్రాలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం కూటమి నాయకులు,ఇల్లపల్లి గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



## మన్యం జిల్లా పరిశీలకులు శరగడం చిన అప్పలనాయుడునీ కలిసిన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు.

కొయ్యూరు,జనసముద్రం న్యూస్..నవంబర్,తేది29



వైఎస్ఆర్సిపి అనకాపల్లి పార్లమెంట్ మాజీ జిల్లా అధ్యక్షులు,మన్యం జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకులు అయిన శరగడం చిన్న అప్పలనాయుడు యొక్క పుట్టినరోజు సందర్బంగా అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలానికి చెందిన రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి రీమల గంగాధర్, పెందుర్తి వైస్సార్సీపీ యూత్ లీడర్ సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని, ఉన్నతమైన పదవులు స్వీకరించి పార్టీ కార్యకర్తలు,యువతకు అండగా నిలుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను పరిశీలించిన విద్యాశాఖ అధికారి ఖాసిం



జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 29

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మండల కేంద్రమైన వెల్దుర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను మండల విద్యాశాఖ అధికారి ఎండి. ఖాసిం శనివారం పరిశీలించారు.
విద్యార్థులసామర్థ్యాలనుతెలుసుకున్నఆయనమాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు మన మండలానికి మంచి పేరు తెచ్చే విధంగా కష్టపడి చదవాలని, మంచి మార్కులు సాధించి జిల్లాలోనే మన మండలాన్ని అగ్రగామిలో నిలపాలని అన్నారు. సమయపాలన పాటించి ప్రత్యేక తరగతులకు హాజరైన సైన్స్ ఉపాధ్యాయురాలు విజయ పద్మ , విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.


## పిన్నెల్లి బ్రదర్స్ ల పాపం పండింది : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి, మాచర్ల, నవంబర్ 29



పిన్నెల్లి బ్రదర్స్ బెయిల్ పిటిషన్ ను పిటిషన్ ను అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు రద్దు చేసిన నేపథ్యంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ.. హింసించి, హత మార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులు పిన్నెల్లి సోదరులు అని, అధికార అడ్డం పెట్టుకొని కన్నూమిన్ను కానరాకుండా పెట్రేగిపోయిన అరాచక శక్తి పిన్నెల్లి కుటుంబం. మాచర్ల నియోజకవర్గాన్ని రావణ కాష్టంలామార్చేసితాలిబన్లలా ప్రతిపక్షాలు,ప్రజలపై దారుణ దమనకాండ కు తెగబడ్డ దౌర్జన్యకారులు పిన్నెల్లి సోదరులు. మాచర్ల నియోజకవర్గాన్ని ఆటవిక రాజ్యంలా, అరాచక శక్తులకు అడ్డాగా మార్చేసుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పు తో వంద గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలిందన్న సామెత పిన్నెల్లి బ్రదర్స్ కి అతికినట్లుగా సరిపోతుంది.

## ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లు నాకు ఇచ్చిన సమాధానంలో ఇంకా పాత లెక్కలే ఉన్నాయి : పల్నాడు శ్రీను





జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, నవంబర్ 29:

వరికెపూడిశెల ప్రాజెక్టు గురించి ఏపీ ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన జీవో నెంబర్ 583 ప్రకారం 84,500 ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు ఇంతవరకు అడ్మినిస్ట్రేషన్ పర్మిషన్స్ కూడా రాలేదని, రానున్న ఎన్నికల వరకు కూడా దీన్ని ఈ విధంగానే సాగదీయబోతున్నారని క్లియర్ గా అర్థం అవుతుందని వరికెపూడిశెల ప్రాజెకు జలసాధనసమితిసభ్యులు పల్నాడు శ్రీను తెలియజేశారు.

## ఎన్నికల హామిని ఆచరణలో అమలు చేసిన అమిలినేని.

**-తారు రోడ్డను ప్రారంభించి ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే ...**
**-అమిలినేని, మాట ఇచ్చాడంటే పనులు పూర్తి అయినట్టే.**
**-అమిలినేని, జిల్లా అధ్యక్షుడు, వెంకట శివుడు..**
**-ఎమ్మెల్యే అమిలినేని, జిల్లా అధ్యక్షుడుకి అడుగడుగునా పూలతో.**
**- ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, మహిళలు.**
**- నెలరోజుల్లోనే 2 కోట్ల రూపాయలతో తారు రోడ్డు పూర్తి.**



కుందుర్పి, నవంబర్ 29 జనసముద్రం న్యూస్

ఎన్నో ఏళ్లుగా రహదారుల నిర్మాణాలు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంత ప్రజల బాధలను ఎన్నికల సమయంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు వీటన్నింటిని గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామానికి తారు రోడ్డు వేయిస్తానని అమిలినేని సురేంద్ర బాబు వారు మాట ఇచ్చారు..ఇచ్చిన మాట ప్రకారం ఒక నెల రోజుల్లోనే కుందుర్పి నుంచి జంబగుంపల, కొలిమిపాళ్యం వరకు నాబార్డు ద్వారా 2.00 కోట్ల రూపాయల వ్యయంతో 6 కిలోమీటర్ల తారు రోడ్డు పూర్తి చేసి మాట నిలబెట్టుకున్నారు.. నేడు స్థానిక నాయకులు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ వారితో కలసి తారు రోడ్డును ప్రారంభించారు. ఈ తారు రోడ్డు ను ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు .ఉ కార్యక్రమంలో టీటీడీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వారి ఉచిత ప్రధమ చికిత్స కేంద్రానికి బిపి పల్సర్ చూసే డిజిటల్ మానిటర్ బహుకరణ.



జనసముద్రం న్యూస్ నవంబర్ 29
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉచిత ప్రధమ చికిత్స కేంద్రానికి శనివారం ఉదయం దాత బిపి పల్సర్ చూసే డిజిటల్ మానిటర్ ను బహూకరించారు. హైదరాబాదు కు చెందిన ఎం హెచ్ ఫార్మా వారు కొల్లి మురళి మధుసూదన్ రావు కుటుంబ సమేతంగా ఆలయ ఉచిత ప్రధమ చికిత్స కేంద్రంలో దేవస్థానం ఏఈఓ నటరాజు మరియు ఈ ఈ సూర్యనారాయణ ,డాక్టర్ ఆర్ రాజేంద్ర మరియు వారి చేతుల మీదగా అందజేశారు. దీన్ని దేవాలయానికి వచ్చే భక్తులకు కోసం అనంతరం దాతలకి స్వామివారి ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం ,తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో యక్కల బ్రదర్స్ వారి సహకారంతో 300 మందికి జరిగిన అన్న ప్రసాద భోజనాల పంపిణీ



జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 29

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం నిర్వహించే శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్న ప్రసాద భోజనాలకు ఈవారందాతలుగాకీర్తిశేషులు యక్కల ఆంజనేయులు ధర్మపత్ని వెంకట్రావమ్మ మరియు కీర్తిశేషులు యక్కల యల్లమందరావు జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకారాలు అందించిన యక్కల వెంకటేశ్వర్లు ధర్మపత్ని వెంకటలక్ష్మి, యక్కల చిన్న వెంకటేశ్వర్లు ధర్మపత్ని అంజనీ కుమారి, యక్కల శ్రీనివాసరావు ధర్మపత్ని రమాదేవి, మరియు వారి కుటుంబ సభ్యులు సహకారం అందించారు. ఈనారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, దేవస్థాన అధ్యక్షులు మద్దు హనుమంతరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు చేతిరాల వెంకట కోటేశ్వరరావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు మాడిశెట్టి పుష్పలత, సూరే ధనలక్ష్మి, ఆతుకూరి అంజని, ఊటుకూరి వాణి, గుండా మహేశ్వరి, చింతల శారద, మద్దు. హైమావతి, గుండా ప్రసన్న, పల్లా పద్మ, చీతిరాల కృష్ణకుమారి, కాసుల కుమారి, చింతా సుశీల, బచ్చు నాగమణి, ఊటుకూరి వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంను ప్రతిఒక్కరూ కాపాడు కొందాం.

**-అంబేద్కర్ విగ్రహంకు పూలు మాలు వేసి ఘనంగా నివాళులు.**
**-జిల్లా మాల సంఘం నాయకులు ఆధ్వర్యంలో.**
**మండల మాల సంఘం నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక.**





కుందుర్పి, నవంబర్ 29, జన సముద్రం న్యూస్:

1949 నవంబర్ 26న రాజ్యాంగ అవతరణ, ఆమెదం సుదినంను సందర్భంగా.
ఈ రాజ్యాంగ ఆవిర్భావించడం చాలా గర్వంగా ఉందన్నారు,ప్రపంచంలోనేఅతిపెద్దభారతరాజ్యాంగం ను అగౌరవ పరచకుండా ప్రతిఒక్కరూ కాపాడు కొందాం అని జిల్లా మాల సంఘం నాయకులు అన్నాను. శుక్రవారం మండల కేంద్రము అయిన కుందుర్పిలో స్థానిక అల్లిపీరా సామి ఆలయం ప్రాంగణంలో మాలసంఘం సమావేశం ఏర్పాటు చేసారు. అంతకుముందు స్థానిక మండల పరిషత్ పాఠశాలలో బారత రాజ్యంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సంఘం నాయకులు కార్యకర్తలు పూలు మాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయనకు ప్రత్యేక పూజలు చేశారు. భారత రాజ్యాంగంను ప్రతిఒక్కరూ కాపాడు కొందాం,బి,యర్, అంబేద్కర్ జోహర జోహార్లు,మాల సంఘం ఐక్యత వర్ధిల్లాలి,లి అంటు, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం ఉరాలు మొదతో గ్రామ వీధుల గుండా ఊరేగింపు ర్యాలీ ప్రదర్శన రామస్వామి ఆలయం నుంచి అల్లిపీరా ఆలయం వరకు కొనసాగింది.
ఆలయంలో స్వామి వారికి పూజలు చేసి నారు. జిల్లా మాల సంఘం నాయకులు ఆధ్వర్యంలో శు క్రవారం మాల సంఘం నూతన కార్యవర్గం కమిటీ ఎన్నుకున్నారు.
కుందుర్పిమండలంఅధ్యక్షులుగా,మాల,నరసింహులు కుందుర్పిమండలం, ఉపాధ్యక్షులు ,కొమ్మయాప్పగారి , సోమనాథ ,మాల ,నాగరాజు ,ఏనుముల దొడ్డి మండలం,ప్రధాన కార్యదర్శి, చాలావది, మంజునాథ్ ,కోశాధికారి,మాల,సురేష్‌బాబు,మండలంకార్యదర్సు లు, బి,యస్,ఈరన్న ,సి,యం,వి,వన్నూర్ స్వామిలు ను నూతన కమిటీని నియమించరని వారు పేర్కొన్నారు.
**ఈసందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ.** మాల సంఘం సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తామని తెలిపారు. జిల్లా నాయకులు తమ పై నమ్మకం వుంచి ,పదవులును కట్ట పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు,మి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేసి మాల కులస్తులు సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు, సుగామంచి, శ్రీనివాసులు ,జిల్లా కార్యదర్శి, మాల, మల్లికార్జున,
జిల్లా ప్రధాన కార్యదర్శి, చియ్యేడు రాము ,జిల్లా ఉపాధ్యక్షులు, ఇండ్ల రమేష్ బాబు ,అనంతపురం నగర అధ్యక్షులు, మాల ,సత్య నారాయణ మడకశిర నియోజకవర్గంఅధ్యక్షులు ,బి,ఆర్,పాండు రంగమూర్తి మడకశిర నియోజకవర్గం ఉపాధ్యక్షులు ,జయరాం మలయానూరు ,లక్ష్మీపతి స్థానిక మాల సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఆనందాన్ని శారీరక దృఢత్వాన్ని ఇస్తాయి యనమల మదనమోహన్,యస్ ఎం డి షఫీ నాయక్





లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ నవంబర్ 29

క్రీడలు మానసిక ఆనందాన్ని శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని లక్కిరెడ్డిపల్లి మండలం ఇంచార్జ్ యనమల మదనమోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎం డి సేఫినాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను శనివారం నాడు లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో మండలవిద్యాశాఖ అధికారులు చెక్రె నాయక్ మరియువెంకటసుబ్బయ్యలతోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యనుముల మదన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విద్య మరియు క్రీడలకు అధిక ప్రాధాన్యతిస్తున్నారని కావున విద్యతో పాటు క్రీడలలోనూ రాణిస్తూ మానసికంగానూ మరియు శారీరకంగా దృఢత్వం పొందాలని తెలిపారు.
ఉపాధ్యాయులు విద్యతోపాటు క్రీడల్లోనూ మెలకువలు నేర్పించి విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.
ఈ సంవత్సరములో నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మన లక్కిరెడ్డిపల్లి మండల విద్యార్థులు అనేక విభాగాలలో ప్రత్యేకప్రతిభ చూపించి ఉత్తమ ఫలితాలు సాధించారనితెలిపారు. అలాంటి విద్యార్థుల కోసం రాష్ట్ర రవాణా యువజన & క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రత్యేకచొరవతీసుకుంటున్నారనితెలిపారు.
లక్కిరెడ్డిపల్లి మండలం నుండి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి ఉపాధ్యాయులకు 20వేల రూపాయలు బహుమతికి అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.
మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా క్రీడా పోటీలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రీడల వల్ల ఉపాధ్యాయులు మానసికంగాను శారీరకంగానూ ఎంతో ఉత్సాహంగా ఉండి విద్యార్థులకు మరింతగా విద్యాబోధన చేస్తారని విద్యార్థుల నుండి ఉత్తమ ఫలితాలు రాబడతారని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీనాయక్, హాస్పిటల్ చైర్మన్ వెంకటరామరాజు, కావలి ఆంజనేయులు, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు, జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ బాబు, డీలర్ అన్వర్,తెలుగుయువతమండల అధ్యక్షుడు పక్కిరయ్య, యనమలవిశ్వనాథ్ గురు స్వామి సోడి వెంకటేశ్వర్లు, పూజ, సయ్యద్ రిజ్వాన్, చింతకుంటపల్లి బాబు ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## శ్రీవారి క్షేత్రం లో భక్తుల రద్దీ.

జన సముద్రం న్యూస్
ఏలూరు జిల్లా నవంబర్ 29
ద్వారకాతిరుమల.




ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోవిందనామాలతో శ్రీవారి క్షేత్ర ఆలయ ప్రాంగణం శనివారం మార్మోగింది. ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. స్వామివారి నిత్య కళ్యాణం లో 77 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శ్రీ పుష్ప యాగోత్సవం.




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 29 ద్వారకాతిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి సందర్భంగా నిర్వహిస్తున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి ఆలయంలో 12 రకాలు వాయిద్యాలు 12 రకాల పిండి వంటల ఆరగింపులతో భక్తజన సంద్రోహంతో ద్వాదశ కోవెల ప్రదక్షిణలు వైభవంగా జరిగాయి. శ్రీ స్వామివారి ఉభయ దేవేరులతో తొళక్కం వాహనంపై పుష్పాలంకారాలతో ఆసినులయ్యారు. భక్తులు ,అధికారులు స్వామివారి వాహనాన్ని ఆలయంలో 12 సార్లు ప్రదక్షిణాలు చేయించారు. ఒక్కో ప్రదక్షణ ఒక్కో రకం వాయిద్యంతో, ఒక్కో పిండి వంట నైవేద్యాంతో ఘనంగా జరిగింది .అనంతరం శ్రీవారి పుష్ప యాగోత్సవ సేవను అర్చకులు అత్యంత వైభవంగా జరిపారు.

ఆలయంలో కళ్యాణ మహోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. పురస్కరించుకుని ఆలయంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ప్రధాన ఆకర్షణగా నిలిచింది.